


జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు




శనివారం 28 ఫిబ్రవరి 2026 | పేజీలు 04 | వెల రూ: 2/- | సంపుటి 01 ,సంచిక 271 | ప్రచురణ : తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : కాసే అమృత



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో ఉద్యోగుల పెండింగ్ బిల్లులు రూ.745 కోట్లు విడుదల

సందేశం టైమ్స్, హైదరాబాద్, 28-02-2026 (శెట్టి వెంకటేష్ ప్రతినిధి): రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కింద రూ.745 కోట్లు విడుదల చేసినట్లు ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ ప్రకారం గత జూన్ నెల నుండి ప్రతి నెలా రూ.700 కోట్లకు తగ్గకుండా ఉద్యోగుల పెండింగ్ బిల్లులను మంజూరు చేస్తూ వస్తున్న ప్రభుత్వం తాజాగా మరో విడత నిధులను విడుదల చేసింది. అలాగే గ్రామపంచాయతీల అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు రూ.389 కోట్లు విడుదల చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులు మరియు గ్రామస్థాయి సంస్థల ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు ఈ నిర్ణయం ఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు.



## ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు నాయకులు సీఎం తో సమావేశం

సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన ఆరుగురు లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు.సీఎంతో సమావేశమైన లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు తిప్పిరి తిరుపతి( @దేవ్ జీ), మల్ల రాజిరెడ్డి( @సంగ్రామ్), పుల్లూరి ప్రసాదరావు( @చంద్రన్న), పోతుల కల్పన(@సుజాత), బడే చొక్కారావు (@దామోదర్) , నూనె నర్సింహా రెడ్డి (@గంగన్న).హాజరైన ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ADG ఇంటలీజెన్స్ విజయ్ కుమార్, SIB IG సుమతి.

## కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల ఆసరా రూ.2.80 లక్షల చెక్కు అందజేత

### ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల పెద్దమనసు – సౌమ్య కుటుంబానికి అండగా ప్రభుత్వం



సందేశం టైమ్స్, హైదరాబాద్, 28-02-2026 (హైదరాబాద్ ప్రతినిధి): విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ శాఖ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అండగా నిలిచి తమ ఒకరోజు పెన్షన్ మొత్తాన్ని విరాళంగా ప్రకటించగా, రూ.2.80 లక్షల చెక్కును ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయం లో సౌమ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న సహోద్యోగి కుటుంబానికి విశ్రాంత ఉద్యోగులు పెద్దమనసుతో అండగా నిలవడం అభినందనీయమని పేర్కొంటూ, ప్రభుత్వం ఇప్పటికే రూ.కోటి ఆర్థిక సాయం, ఆమె సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించిందని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఎక్సైజ్ సిబ్బంది కృషిని గుర్తిస్తున్నామని, గంజాయి మరియు అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బదిలీల ప్రక్రియకు వారం రోజుల్లో మోక్షం లభించనుందని, సుమారు 2,500 మంది కానిస్టేబుళ్ల బదిలీలు పూర్తి చేసి అనంతరం ఇతర హోదాల బదిలీలను దశలవారీగా చేపడతామని వెల్లడించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో చిన్నారి మృతి ఘటనపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కేసులో ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా, మిగిలిన వారి కోసం గాలింపు కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్రాన్ని దేశీ, విదేశీ పర్యాటకులకు కేరాఫ్ అడ్రస్‌గా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని, వాటర్ స్పోర్ట్స్, ఎకో, వెల్నెస్ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు ముకుంద రెడ్డి, ప్రతినిధులు, అధికారులు, సౌమ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## జీఐ ఆన్ వీల్స్" కార్యక్రమానికి శ్రీకారం – టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ప్రారంభం

సందేశం టైమ్స్, హైదరాబాద్, 28-02-2026 (హైదరాబాద్ ప్రతినిధి): దేశంలోనే తొలిసారిగా "జీఐ ఆన్ వీల్స్" కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను గవర్నర్ జెండా ఊపి ప్రారంభించగా, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని, సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్, విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యమని స్పష్టం చేశారు. పోచంపల్లి ఇక్కత్, వరంగల్ తివాచీలు, కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రతిష్టించి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కల్పిస్తున్నారు. ఈ డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (జేఎన్ఏఎఫ్ఏయూ) విద్యార్థులు రూపొందించగా వారికి నగదు బహుమతులు, మెమొంటోలు అందజేశారు. జీఐ గుర్తింపుల సాధనలో సేవలందించిన సుభజిత్ సహా మరియు ఆరు కళారూపాలకు చెందిన కళాకారులను ఘనంగా సత్కరించారు. భౌగోళిక సూచిక (జీఐ) ద్వారా సంప్రదాయ కళలను సంరక్షించడం, నకిలీలను నివారించడం, కళాకారుల జీవనోపాధిని స్థిరపరచడం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, రీజినల్ మేనేజర్లు, జేఎన్ఏఎఫ్ఏయూ ప్రతినిధులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు గవర్నర్ శుభాకాంక్షలు

### ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి – విద్యార్థులకు గవర్నర్ సందేశం





సందేశం టైమ్స్, హైదరాబాద్, 28-02-2026 (హైదరాబాద్ ప్రతినిధి): లోక్ భవన్‌లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఇంటర్మీడియట్ మరియు పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలను ఒత్తిడిగా భావించకుండా తమ జ్ఞానం, ప్రతిభను చూపించే మంచి అవకాశంగా తీసుకోవాలని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. పరీక్షల సమయంలో ప్రశాంతంగా ఉండి సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాలని, ఆత్మవిశ్వాసమే విజయానికి మూలమని పేర్కొన్నారు. విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ప్రశంసిస్తూ, పరీక్షలకు హాజరవుతున్న ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



# చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్ మృతి పట్ల సీఎం సంతాపం



సందేశం టైమ్స్, హైదరాబాద్, 28-02-2026 (హైదరాబాద్ ప్రతినిధి): ప్రముఖ పుణ్యక్షేత్రం చిలుకూరు శ్రీ బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు సౌందర రాజన్ మరణించిన వార్త తెలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా, రిజిస్ట్రార్‌గా మంచి పేరు గడించిన సౌందర రాజన్ గారు ఆధ్యాత్మిక చైతన్యం విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని సీఎం పేర్కొన్నారు. చిలుకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చి భక్తుల విశ్వాసాన్ని మరింత బలపరిచారని కొనియాడారు. సౌందర రాజన్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి మృతిపట్ల కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# కోర్ అర్బన్ రీజియన్ అభివృద్ధిపై సీఎం సమీక్ష – శానిటేషన్, టెక్నాలజీ వినియోగంపై కీలక ఆదేశాలు

సందేశం టైమ్స్, హైదరాబాద్, 28-02-2026 (హైదరాబాద్ ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. నగరంలో శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మున్సిపల్ అధికారులు గుర్తించిన ప్రదేశాల్లోనే చెత్త వేయేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీ వినియోగించాలని, కోర్ అర్బన్ రీజియన్‌లోని అన్ని స్ట్రీట్ లైట్లకు ప్రత్యేక నంబర్ కేటాయించి డ్యాష్‌బోర్డ్‌కు అనుసంధానం చేయాలని సూచించారు. సమస్య తలెత్తిన వెంటనే పరిష్కారం జరిగేలా టెక్నాలజీ ఆధారిత చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీయూఆర్‌ఈ పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ప్రాధాన్యం ఇవ్వాలని, హోటళ్ల కిచెన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని, తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ విభాగం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హోటళ్లకు రేటింగ్, సర్టిఫికేట్ విధానాన్ని పరిశీలించాలని, ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని సూచించారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్లు, సర్కిల్స్ వద్ద వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసిపట్టాలని, ముందుగా కొన్ని ప్రాంతాలను గుర్తించి పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.




# రాష్ట్రంలో కేన్సర్ నివారణ దిశగా మరో ముందడుగు హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం

సందేశం టైమ్స్, హైదరాబాద్, 28-02-2026 (హైదరాబాద్ ప్రతినిధి): రాష్ట్రంలో సర్వైకల్ కేన్సర్ నివారణ దిశగా మరో ముందడుగు వేస్తూ హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్‌లోని కింగ్ కోఠి డిస్ట్రిక్ట్ హాస్పిటల్ లో ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించనున్నారు. సర్వైకల్ కేన్సర్ నివారణే లక్ష్యంగా చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది బాలికలకు హెచ్‌పీవీ టీకాను అందించనున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. బాలికల ఆరోగ్య రక్షణ, భవిష్యత్తు తరాలకు కేన్సర్ భారాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు.



# జేసిహెచ్‌ఎస్‌ఎల్ 2026 డైరీ ఆవిష్కరణ – మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విడుదల

సందేశం టైమ్స్, హైదరాబాద్, 28-02-2026 (హైదరాబాద్ ప్రతినిధి): హైదరాబాద్‌లోని ది జర్నలిస్ట్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ (జేసిహెచ్‌ఎస్‌ఎల్) రూపొందించిన 2026 డైరీని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు తన చాంబర్‌లో ఆవిష్కరించారు. 1960లో స్థాపించబడిన ఈ చారిత్రాత్మక సొసైటీ తరఫున సభ్యుల వివరాలు, కాలనీల చరిత్ర, మీడియా సంబంధిత సమాచారంతో కూడిన డైరీని మొదటిసారిగా రూపొందించామని సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాండబేరి గోపరాజు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాలతో సత్కరించగా, మంత్రి సొసైటీకి మరియు సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి మిక్కిలినేని రవీంద్రబాబు, వైస్ ప్రెసిడెంట్ మసాదే లక్ష్మీనారాయణ, జాయింట్ సెక్రటరీ డా. చల్లా భాగ్యలక్ష్మి, ట్రెజరర్ భీమగాని మహేష్, డైరెక్టర్లు డి. కమలాకరాచార్య, ఎం.ఎస్.హెచ్. హాష్మీ తదితరులు పాల్గొన్నారు.




# మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు – 25 ఏళ్ల వరకు లైసెన్స్ రాదు: ఎస్సై నవీన్ హెచ్చరిక

సందేశం టైమ్స్, అనంతగిరి, 28-02-2026 (అనంతగిరి ప్రతినిధి): మైనర్ డ్రైవింగ్ చేస్తూ కేసు నమోదు అయితే 25 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయబోమని అనంతగిరి ఎస్సై నవీన్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు 'అరైవ్ ఆలైవ్' కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండల పరిధిలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించి వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. సరదాగా వేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం, అంగవైకల్యం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. చట్టపరంగా మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరమని, ఇలాంటి సందర్భాల్లో తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేసి జరిమానాలు, జైలు శిక్షలు విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహనతో వ్యవహరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.



# అనారోగ్యంతో పోరాడుతున్న సభ్యునికి టిడబ్ల్యూజేఎఫ్ అండ – ఆర్థిక సహాయం అందజేత



సందేశం టైమ్స్, ఖమ్మం, 28-02-2026 (ఖమ్మం ప్రతినిధి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (హెచ్-2843) ఖమ్మం జిల్లా కమిటీ తమ సభ్యుని సంక్షేమం విషయంలో మానవత్వాన్ని చాటుకుంది. తీవ్ర అనారోగ్యంతో ఖమ్మం నగరంలోని కార్తీక్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మర్కారపు (బస్టాండ్) రమేష్‌ను జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్ ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించి సంఘం తరఫున ఆర్థిక సహాయం అందజేశారు. సభ్యుల కష్టసుఖాల్లో తోడుగా నిలవడం తమ కర్తవ్యమని పేర్కొంటూ, రమేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైద్యుల నుంచి రమేష్ ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకున్న నాయకులు మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. అవసరమైన పరీక్షలు, చికిత్సలు సమగ్రంగా చేపట్టి త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమమే సంఘం ధ్యేయమని, అత్యవసర సమయంలో అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, ఈసీ సభ్యులు ఓరుగంటి కిరణ్, లింగాల రామ్మూర్తి, కొణతాలపల్లి నాగేశ్వరరావు, టీబీజేఏ జిల్లా కోశాధికారి కాసోజు శ్రీధర్, నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, పట్టణ కార్యదర్శి కప్పల మధు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కోదాడలో మార్చి 1న జిల్లా అండర్-15 చెస్ టోర్నమెంట్

సందేశం టైమ్స్, కోదాడ, 28-02-2026 (కోదాడ ప్రతినిధి): కోదాడ పట్టణంలోని ఎంఎస్ కాలేజీలో మార్చి 01న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా అండర్-15 చెస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు చెస్ అకాడమీ కన్వీనర్ కె. నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు ముందుగా రూ.300 నమోదు ఫీజుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగల చెస్ క్రీడాకారులు 8247075684 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. చెస్ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దృఢత్వం, ఆరోగ్యానికి దోహదపడతాయని, యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా ఈ టోర్నమెంట్ ఉపయోగకరమని పేర్కొన్నారు. చదరంగం ఆట విజ్ఞానం, వ్యూహాత్మకత, కళా నైపుణ్యాల సమ్మేళనమని, ఈ ఆట ద్వారా మేధాశక్తి, ఏకాగ్రత పెరుగుతాయని ఆయన తెలిపారు.






# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మరో రెండు నెలలు పొడిగింపు

సూర్యాపేట సందేశం టైమ్స్, హైదరాబాద్, 28-02-2026 (హైదరాబాద్ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర మరియు జిల్లా స్థాయి జర్నలిస్టు అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలల పాటు పొడిగిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి ఈ కార్డుల గడువు 2026 ఫిబ్రవరి 28న ముగియాల్సి ఉండగా, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీల (DMAC) ఏర్పాటు ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉన్నందున జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం మార్చి 1, 2026 నుండి ఏప్రిల్ 30, 2026 వరకు పాత కార్డులే చెల్లుబాటు అవుతాయని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు మరియు డిఎంఏసి చైర్మన్లకు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయని పేర్కొన్నారు. SMAC, DMAC సమావేశాల నిర్వహణకు మరింత సమయం పట్టే అవకాశం ఉన్నందున జర్నలిస్టుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ గడువును పొడిగించినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

# మార్చి 1న ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష – ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు అవకాశాలు


షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ
సూర్యాపేట

తేది: 27.02.2026

పత్రికా ప్రకటన
మార్చి 1 న యస్. సి స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష

జిల్లా కేంద్రం లోని టి.జి.యస్.సి స్టడీ సర్కిల్ లో వివిధ రకాల పోటీ పరీక్షలకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 1 న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి శ్రీమతి కే. దయానంద రాణి గారు ఒక ప్రకటన లో తెలిపినారు. ఎంట్రన్స్ పరీక్ష స్థానిక S V డిగ్రీ కళాశాల లో ఉ" 11:00 నుండి మ" 01:00 వరకు జరుగును.

హాల్ టికెట్లు వెబ్ సైట్: www.tsstudycircle.co.in నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. ఇతర వివరములకు Ph No: 9032451108 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

భవదీయ
జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి
సూర్యాపేట జిల్లా

సూర్యాపేట సందేశం టైమ్స్, సూర్యాపేట, 28-02-2026 (సూర్యాపేట ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని టి.జి.ఎస్.సి స్టడీ సర్కిల్లో వివిధ రకాల పోటీ పరీక్షలకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ పొందేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 1వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిణి శ్రీమతి కే. దయానంద రాణి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు స్థానిక ఎస్.వి. డిగ్రీ కళాశాలలో నిర్వహించబడుతుంది. అభ్యర్థులు హాల్ టికెట్లను www.tsstudycircle.co.in వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇతర వివరాల కోసం 9032451108 నంబర్‌లో సంప్రదించవచ్చని ఆమె పేర్కొన్నారు.

# రైతులు మార్కెట్ యార్డులో వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి గేట్ ఎంట్రీ తప్పనిసరి: జిల్లా కలెక్టర్ ఆదేశాలు

సూర్యాపేట సందేశం టైమ్స్, సూర్యాపేట, 28-02-2026 (సూర్యాపేట ప్రతినిధి): రైతులు మార్కెట్ యార్డులో తమ వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి గేట్ ఎంట్రీ తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సూచించారు. జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ కమిషన్ ఏజెంట్లు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్, జిల్లాలో రైతులు పండించిన పంటను మార్కెట్లో అమ్మడానికి "ఇ-నామ్ 2.0" నూతన సాఫ్ట్వేర్ ఆవిష్కరించినట్లు, రైతులు తమ ఆధార్ కార్డ్ మరియు ఫోన్ నంబర్‌తో గేట్ ఎంట్రీలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. కమీషన్ దారులు, మార్కెట్ సిబందులు రైతుల పేర్లను సక్రమంగా నమోదు చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యతపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా వ్యవసాయ మార్కెట్ అధికారి నాగేశ్వర శర్మ, సూర్యాపేట వ్యవసాయ శాఖ మార్కెట్ సెక్రెటరీ పసియుద్దీన్ తిరుమలగిరి, డి. సురేష్, సూర్యాపేట వ్యవసాయ కమిటీ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్, తిరుమలగిరి ఎస్. నరసింహులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, సూర్యాపేట చే ఈ ప్రకటన జారీ చేయబడింది



# హుజూర్నగర్ రామస్వామి గుట్ట: ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు

సందేశం టైమ్స్, సూర్యాపేట, 28-02-2026 (సూర్యాపేట ప్రతినిధి): హుజూర్నగర్ రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం పరిశీలించారు. కలెక్టర్ స్పష్టం చేసిన ప్రకారం, పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైతే ఎక్కువ మంది లేబర్లను చేర్చుకొని మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్లను అందించే విధంగా సిద్ధం చేయాలని సూచించారు. బ్లాక్‌లోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, మొక్కలు నాటడం, పెయింటింగ్, స్ట్రీట్ లైట్స్ తదితర అన్ని పనులు లోటులేమీ లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులు, గుత్తేదారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సిద్ధార్థ్, మిషన్ భగీరథ ఇ.ఇ. కరుణాకర్ రెడ్డి, తాసిల్దార్ కవిత మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి సూర్యాపేట చే ఈ ప్రకటన జారీ చేయబడింది.

# రైతులు మార్కెట్ యార్డులో వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి గేట్ ఎంట్రీ తప్పనిసరి: జిల్లా కలెక్టర్ ఆదేశాలు



సూర్యాపేట సందేశం టైమ్స్, సూర్యాపేట, 28-02-2026 (సూర్యాపేట ప్రతినిధి): రైతులు మార్కెట్ యార్డులో తమ వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి గేట్ ఎంట్రీ తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సూచించారు. జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ కమిషన్ ఏజెంట్లు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్, జిల్లాలో రైతులు పండించిన పంటను మార్కెట్లో అమ్మడానికి "ఇ-నామ్ 2.0" నూతన సాఫ్ట్వేర్ ఆవిష్కరించినట్లు, రైతులు తమ ఆధార్ కార్డ్ మరియు ఫోన్ నంబర్‌తో గేట్ ఎంట్రీలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. కమీషన్ దారులు, మార్కెట్ సిబందులు రైతుల పేర్లను సక్రమంగా నమోదు చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యతపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా వ్యవసాయ మార్కెట్ అధికారి నాగేశ్వర శర్మ, సూర్యాపేట వ్యవసాయ శాఖ మార్కెట్ సెక్రెటరీ పసియుద్దీన్ తిరుమలగిరి, డి. సురేష్, సూర్యాపేట వ్యవసాయ కమిటీ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్, తిరుమలగిరి ఎస్. నరసింహులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, సూర్యాపేట చే ఈ ప్రకటన జారీ చేయబడింది.

## వట్‌పల్లిలో కళ్యాణలక్ష్మి–షాదీ ముబారక్ చెక్కుల ఘన పంపిణీ



సందేశం టైమ్స్, వట్‌పల్లి, 28-02-2026 (టీ. సంగమేశ్వర్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులు ఘనంగా పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు ప్రతాప్ రమేష్ జోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా చెక్కులు అందిస్తున్నట్లు వెల్లడించారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పథకం తమ కుటుంబాలకు ఎంతో తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వట్‌పల్లిలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ



సందేశం టైమ్స్, వట్‌పల్లి, 28-02-2026 (టీ. సంగమేశ్వర్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ప్రభుత్వం రూ.10 లక్షల నిధులను మంజూరు చేసింది. గ్రామ సర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో శుభారంభం చేశారు. నిర్వాహకుల ప్రకారం, భవనం మహిళా సాధికారతకు ఉపయోగపడుతుంది. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, వార్డ్ సభ్యులు బగ్గీ ఇస్మాయిల్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ రావు, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, దిగంబర్ రావు, నర్సింహా గౌడ్, యాదయ్య, సుబుద్ధి, పంచాయతీ ఏఈ కృష్ణ, గ్రామ కార్యదర్శి రమేష్, గురుచరణం తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత" – ఎంపీ ఎం. రఘునందన్ రావు



మెదక్ ఫిబ్రవరి 28(సందేశం టైమ్స్( టీ సంగమేశ్వర్ )స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహకారంతో సంగారెడ్డి, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో నిర్వహిస్తున్న 'బాల్య వివాహాల విముక్త భారత్' ప్రచార రథాన్ని మాధవనేని రఘునందన్ రావు ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, సమాజం మొత్తం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్కోప్ చైర్మన్ డాక్టర్ బండి సాయన్న మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, ఆడపిల్లలకు 18 ఏళ్లలోపు, మగపిల్లలకు 21 ఏళ్లలోపు వివాహాలు జరిపితే తల్లిదండ్రులతో సహా నిర్వాహకులకు లక్ష రూపాయల జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. బాల్య వివాహాల సమాచారం కోసం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ హెల్ప్‌లైన్ 112, జేరిసి హెల్ప్‌లైన్ 18001027222కు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు ఉప్పలయ్య, జిల్లా కోఆర్డినేటర్ మనయ్య, కౌన్సిలర్ సబిత, కమ్యూనిటీ మొబిలైజర్లు రామా గౌడ్, సావిత్రి, లా అసోసియేషన్ సభ్యుడు జగన్, గోపా కార్యవర్గ సభ్యుడు మీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చయ్య, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సందేశం టైమ్స్
జాతీయ తెలుగు దినపత్రిక

## ఢిల్లీ లిక్కర్ కేసులో క్లీన్‌చిట్ రావడం సంతోషం" — కల్వకుంట్ల కవిత




సందేశం టైమ్స్, హైదరాబాద్, 28-02-2026: ఢిల్లీ లిక్కర్ కేసులో క్లీన్‌చిట్ రావడం పట్ల బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత సంతోషం వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకం చివరకు న్యాయం జరిగేలా చేసింది అని ఆమె తెలిపారు. "కడిగిన ముత్యంలాగా బయటకు వస్తానని ముందే చెప్పాను, అదే నిజమైంది. రాజకీయ కక్ష సాధింపుతోనే ఈ కేసు పెట్టారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేయడానికే నన్ను ఇరికించారు. ఐదున్నర నెలలు జైలులో ఉంచి కుటుంబానికి దూరం చేశారు. కోర్టు తీర్పు రాకముందే నాపై ఇష్టానుసారంగా మాట్లాడారు, సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. అయినప్పటికీ నా తల్లిదండ్రులు, అత్తామామలు, కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు అండగా నిలిచారు. నాకు, నా కుటుంబానికి మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు" అని కవిత పేర్కొన్నారు.

## అరైవ్ అలైవ్-2026లో జహీరాబాద్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం ఎస్పీ పరితోష్ పంకజ్




సందేశం టైమ్స్, సంగారెడ్డి, 27-02-2026 (టీ. సంగమేశ్వర్ ప్రతినిధి): "అరైవ్ అలైవ్–2026" రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ, పస్తాపూర్ చౌరస్తాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు. అనంతరం ఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా ఐ-చెకప్ మెడికల్ క్యాంప్‌ను ప్రారంభిస్తూ, ప్రజల భద్రతే పోలీసుల ధర్మమని, సురక్షిత ప్రయాణమే లక్ష్యమని పేర్కొన్నారు. జాతీయ రహదారులతో అనుసంధానమైన జహీరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండటంతో ప్రమాదాల నివారణకు సిగ్నల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్టీసీ, స్కూల్ బస్సులు, లారీలు, ఆటోలు నడిపే డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి చూపులో లోపాలున్న వారికి ఉచిత కళ్లద్దాలు అందజేస్తున్నామని వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అతి వేగం ప్రాణాంతకమని హెచ్చరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ సైదా నాయక్, ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ, మోటార్ వెహికిల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ బెట్టింగ్‌లో ఓడి ఎలుకల మందు తాగిన ఆటో డ్రైవర్

పటాన్చెరు, ఫిబ్రవరి 28 సందేశం టైమ్స్( బి డేవిడ్ ) పటాన్చెరు జేపీ కాలనీలో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ అనిల్ (28) క్రికెట్ బెట్టింగ్‌లో ఓడిపోవడంతో మనస్థాపానికి గురై ఎలుకల మందు తాగిన ఘటన కలకలం రేపింది. సమాచారం ప్రకారం నిన్న రాత్రి మద్యం సేవించిన అనంతరం భార్యతో వాగ్వాదానికి దిగిన అతనిపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు వచ్చేలోపే ఎలుకల మందు తాగి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. రాత్రి ఒకటి గంటల సమయంలో సమీప గల్లీలో అపస్మారక స్థితిలో పడిఉండగా కాలనీవాసులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు చేరుకొని అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు క్రికెట్ బెట్టింగ్‌లో సంబంధితులపై దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## తాలెల్మలో సిఎస్ఐ సంఘాల సంయుక్త ఉపవాస ఆరాధన



సందేశం టైమ్స్, అందోల్, 28-02-2026 (రమేష్ బాబు ప్రతినిధి): అందోల్ మండలం తాలెల్మ గ్రామంలో నాలుగు సిఎస్ఐ సంఘాలు కలిసి సంయుక్తంగా ఉపవాస ఆరాధన నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు. ప్రసంగించిన రెవ. జి. దేవదాస్ అయ్యగారు యేసు క్రీస్తు చేసిన శ్రమలు, త్యాగం గురించి వివరించారు. ఎవరికీ హాని చేయని ప్రేమ, దయ, కరుణకు ప్రతీక యేసు క్రీస్తేనని, మానవాళి రక్షణ కోసం ఆయన ఉపవాసాలు చేసి అనేక మందికి మార్గదర్శకుడయ్యారని తెలిపారు. సంఘాల ఐక్యత, ఆధ్యాత్మిక బలానికి ఈ ఉపవాస ఆరాధన దోహదపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.



## సంగ్యా, సర్మోనికుంట తండాలలో గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన

సంగారెడ్డి, ఫిబ్రవరి 28 సందేశం టైమ్స్ ( రమేష్ బాబు)మెదక్ జిల్లా టేక్మాల్ మండలం పరిధిలోని సంగ్యా తండా, సర్మోనికుంట తండా గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి భవనాలు మంజూరు చేయాలని కోరగా, మంత్రి వెంటనే స్పందించి ఒక్కో పంచాయతీకి రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ.40 లక్షలు మంజూరు చేశారు. ఈ భవనాల శంకుస్థాపనను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ రమేష్, మాజీ అధ్యక్షుడు సుబేదార్ మణికిషన్, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లంపల్లి సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భక్తుల కిషోర్ తదితరులు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తండా వాసులు మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు.

## "దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం" - వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో పిలుపు




సంగారెడ్డి, ఫిబ్రవరి 28 సందేశం టైమ్స్ ( టి సంగమేశ్వర్ )సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ, జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి సంయుక్తంగా వెల్లడిస్తూ యువతను దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం, సామాజిక సమస్యలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఎమర్జెన్సీ అమలుకు 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా "భారత ప్రజాస్వామ్యంపై ఎమర్జెన్సీ ప్రభావం" అంశంపై యువత అభిప్రాయాలు వ్యక్తపరిచి ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ, మానవహక్కుల ప్రాధాన్యతను వివరించారు. జిల్లాలో తొలిసారిగా నిర్వహించిన ఈ యూత్ పార్లమెంట్‌లో 400 మందికి పైగా నమోదు కాగా, ఎంపికైన 62 మంది పాల్గొన్నారు. విజేతలైన ఐదుగురు రాష్ట్ర స్థాయికి ఎంపికై, అక్కడి నుంచి జాతీయ స్థాయి పోటీలకు అవకాశం పొందనున్నారు. కార్యక్రమానికి వివిధ విభాగాల అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుమ్మెర సంఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



సంగారెడ్డి ఫిబ్రవరి 27 (సందేశం టైమ్స్ : మెదక్ జిల్లా ఇంచార్జి అనిల్ కుమార్) బీసీ సంక్షేమ సంఘం డిమాండ్...పి. ప్రభుగౌడ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు. సంగారెడ్డి ఫిబ్రవరి 27 ( పోలీస్ నిఘా) కుమ్మెర సంఘటన బాధ్యులను శిక్షించి కుటుంబాన్ని ఆదుకోవాలని శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు ప్రభుగౌడ్ విజ్ఞప్తి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ప్రభు గౌడ్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామం మల్లన్న జాతరలో దర్శనానికి వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబం పైన అగ్రవర్ణాలకు చెందిన ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి దాడి చేయడం వలన రెండు నెలల పసిపాప చనిపోవడం జరిగినది. ఇది మన భారతదేశ సంస్కృతికి మాయని మచ్చ లాంటిదని, దీనిపై ప్రభుత్వం, మానవ హక్కుల కమిషన్ స్పందించి, మానవీయ కోణంలో ఆ కుటుంబానికి కోటి రూపాయల ఏగ్రిగేషియా ఇవ్వాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మల్లికార్జున పాటిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పార్వతీ కృష్ణ, ముత్తంగి శేఖర్, జిల్లా కార్యదర్శి ముత్తంగి శ్రీనివాస్, సురేందర్ న్యాయవాది, గోలీశ్వర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏకగ్రీవ తీర్మానంతో మనూరు మండల సర్పంచుల ఫోరం కొత్త కమిటీ ఏర్పాటు

నారాయణఖేడ్ ఫిబ్రవరి 28 సందేశం టైమ్స్ (టీ సంగమేశ్వర్)నారాయణ ఖేడ్ నియోజకవర్గంలో మనూరు మండల పరిధిలోని గ్రామ సర్పంచుల సమక్షంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో దోసపల్లి గ్రామ సర్పంచ్ బిరాదర్ దత్తును మనూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఏకమత్యంతో తమ మద్దతు తెలియజేయడంతో ఈ ఎన్నికలు స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయి.అదేవిధంగా ఉపాధ్యక్షులుగా రాణపూర్ సర్పంచ్ ఎంబడి సంగారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బెల్లాపూర్ సర్పంచ్ రేష దిగంబర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తుమ్మూర్ సర్పంచ్ సంజీవులు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా ముగుదంపూర్ సర్పంచ్ మోహన్ రెడ్డి మరియు బోరంచ గ్రామ సర్పంచ్ బీరప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా ఉపాధ్యక్షులుగా రానాపూర్ సర్పంచ్ ఎంబడి సంగారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బెల్లాపూర్ సర్పంచ్ రేష దిగంబర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తుమ్మనూరు సర్పంచ్ సంజీవులు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా ముగుదంపూర్ సర్పంచ్ మోహన్ రెడ్డి మరియు బోరంచ గ్రామ సర్పంచ్ బీరప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బిరాదర్ దత్తు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధి, గ్రామాల సమగ్ర పురోగతి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరినీ కలుపుకుని సమిష్టిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.మనూరు మండలంలోని గ్రామాల మధ్య ఐక్యత, సమన్వయం పెంపొందించడమే లక్ష్యంగా సర్పంచుల ఫోరం పనిచేస్తుందని, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.



## పరీక్షల దృష్ట్యా చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలి : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

సంగారెడ్డి ,ఫిబ్రవరి 27 ( సందేశం టైమ్స్ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి కె. సంగమేశ్వర్) పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో, విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం జిల్లాలోని కంది మండలం,కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (మైనార్టీ )ను,అంగన్‌వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆకస్మికంగా పరిశీలించారు.

మొదట పాఠశాలలో తరగతి గదులు, వాష్‌రూములు, ఆవరణ పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్, మధ్యాహ్న భోజన నాణ్యత ను పరిశీలించారు.మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని స్పష్టంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్ ప్రావీణ్య, పరీక్షలు దగ్గర పడుతున్నందున సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు.స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయా, సిలబస్ పూర్తి అయ్యిందా అనే అంశాలపై విద్యార్థుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కృషితో ముందుకు సాగితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని ప్రోత్సహించారు.

పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతి రోజు శుభ్రత తప్పనిసరిగా ఉండాల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి మౌలిక వసతులు, పిల్లలకు అందిస్తున్న ఆహారం, మెనూ అమలు పరిస్థితులను పరిశీలించారు. చిన్నారులకు పంపిణీ చేసే షూలు అందరికీ చేరాయా? అనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు.

తరువాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు . గ్రామంలో మంజూరైన ఇండ్ల సంఖ్య, నిర్మాణ దశలు, లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ పరిస్థితులపై ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈలతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ఫోటో క్యాప్చరింగ్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.




## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు ఇందిరమ్మ ఇళ్లు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి,ఫిబ్రవరి 27 ( సందేశం టైమ్స్ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి కె. సంగమేశ్వర్) వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, టూ బీహెచ్కే గృహాలు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, గ్రామీణ త్రాగునీటి సరఫరాపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆయా శాఖల అధికారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించి మండల వారీగా సమీక్షించారు. జిల్లాలో వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి గ్రామంలో ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఏ మండలంలోనూ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదన్నారు.బోర్వెల్స్ ఫ్లషింగ్, మోటార్ల రిపేర్, పైపుల లీకేజీ రిపేర్లు తదితర పనులకు గ్రామపంచాయతీ నిధులు వినియోగించాలని సూచించారు. తాగునీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని,ఏవేని సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నీటి సమస్యలు పునరావృతమవుతున్న గ్రామాలను ఎంపీడీవోలు స్వయంగా సందర్శించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని చెప్పారు.ఎన్ఆర్ఈజీఎస్ కింద మెటీరియల్ కంపోనెంట్‌కు అనుగుణంగా గ్రామపంచాయతీల్లో లేబర్ వినియోగం పెరగాలని, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ సక్రమంగా అమలు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. చేపట్టిన పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్నారు. మంజూరైన అంగన్వాడి భవనాలను పాఠశాల ప్రాంగణంలో ఉండేలా మార్కింగ్ చేసి గ్రౌండింగ్ చేయాలని తెలిపారు.స్కూల్ టాయిలెట్లు, అంగన్వాడి, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాల కాంపౌండ్ వాల్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరులు అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ఇళ్ల గ్రౌండింగ్, నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవసరమైతే ఎస్‌హెచ్‌జీ గ్రూపుల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని, చెల్లింపుల సమస్యలు ఉంటే వివరాలు సమర్పించాలని సూచించారు. టూ బీహెచ్కే గృహాల కోసం ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎల్-2 బెనిఫిషియరీల జాబితాను సేకరించి సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జానకి రెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, హౌసింగ్ పీడీ చలపతిరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు, హౌసింగ్ ఏఈలు, ఎంపీఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ హై స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్





సంగారెడ్డి/ఫిబ్రవరి 28(సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి: బి. సంగమేశ్వర్) పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సెయింట్ మేరీస్ హై స్కూల్లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి రెడ్డి ఆహ్వానంపై ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి బీఆర్ఎస్ నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ హాజరై రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అనంతరం పృథ్వీరాజ్ ప్రతి ప్రదర్శన విభాగాన్ని సందర్శించి, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించారు. వారి ప్రతిభను అభినందిస్తూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ , సాయి తేజ , రమణ , ధనరాజ్ గౌడ్ , రాజు , షకీల్ , మహేష్ , పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ఎంపిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## వట్పల్లి మండల కేంద్రంలో కళ్యాణి లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం

సంగారెడ్డి, ఫిబ్రవరి 28(సందేశం టైమ్స్ అందోల్ టౌన్ రిపోటర్ బి రమేష్ బాబు,)అందోల్ నియోజకవర్గంలోని వట్పల్లి మండల కేంద్రంలో నేడు, రేవంత్ రెడ్డి గారి ప్రజాపాలనలో, పార్టీ భేదం లేకుండా ప్రతి ఒక్కరికి కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు సమర్పించబడిన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భూత్కూర్ గ్రామ సర్పంచ్ వి. విశ్వాస్, ఖదీర్, గొర్రిల్ల మల్లేశం, ఖైరత్, సుధాకర్ తదితర స్థానికులు పాల్గొన్నారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.